## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

- మాజీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్త



ఎల్బీనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో యువత ఎక్కువగా చేరుతున్నారని ఆర్కేపురం డివిజన్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా అన్నారు. ఆర్కేపురం డివిజన్ బిజెపి పార్టీ కి చెందిన బీజేవైఎం సెక్రటరీ చింటూ యాదవ్, బీజేవైఎం నాయకులు నరేష్, మల్లేష్ లు డివిజన్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో పార్టీలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బీజేవైఎం నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ గుప్తా మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో ఆర్కే పురం డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకు వెళ్తాం అని అన్నారు. బిజెపి నుండి 50 మంది యువకులు పార్టీల చేరారని తెలిపారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గౌరవ అధ్యక్షులుగా తోటరామయ్య




ఎల్బీనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ బ్రిగేడియర్ తోట రామయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో తోట రామయ్య ని నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్ వి లక్ష్మి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోట రామయ్య 1965-1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో 1999 జరిగిన కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నారు. దేశ రక్షణలో సేవలు అందించిన తోట రామయ్య లాంటి కార్య దక్షుడు, సేవా తత్పరుడు ఎన్‌హెచ్ఆర్‌పిసి ద్వారా సమాజ సేవ చేయడానికి నిశ్చయించుకున్నందుకు సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సన్మాన కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద సురేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ మెంబర్ నేలాంటి వెంకటేశ్వర్లు గుప్త, ఈసీ మెంబర్ వెంకట్ రెడ్డి, వెంకటేష్ చారీ, మంజుల, గగన్ కుమార్, రమేష్, సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధికి కృషి చేస్తా



ఎల్బీనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): ఒక్క సారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి (కెఎల్ఆర్) అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణ పురం డివిజన్ చిత్ర లేఔట్ కాలనీ, అర్ కెపురం, హరి పురి కాలనీ పార్క్‌లలో నాయకులు, కార్యకర్త లతో కలిసి అభ్యర్థి కెఎల్ఆర్ మార్నింగ్ వాక్ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను ప్రజలకు అందించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టును బీఆర్ఎస్ కాపీ కొట్టిందని ఎద్దేవాచేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి అనేది ఎక్కడ కనిపించడడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తక్షణమే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మరియు దేప భాస్కర్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పిట్ట హరినాథ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, పగడాల శ్రీశైలం, కృష్ణ, రాజు నాయక్, ప్రేమ్ నాయక్, భాస్కర్ నాయక్ ఇస్మాయిల్, సలీం, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి కాంగ్రెస్‌లో చేరిన రవీందర్ గౌడ్



ఎల్బీనగర్ నవంబర్ 06, (మనం న్యూస్) : చంపాపేట్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ సమక్షంలో పార్టీలోకి చేరిన రవీందర్ గౌడ్. వీరితో పాటు వారి మిత్రబృందం కూడా పార్టీలోకి చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మధు యాష్కీ గౌడ్

# మీ సేవ చేయడానికి వచ్చాను ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- తాండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి



పెద్దేముల్, నవంబర్ 06, (మనం న్యూస్): మీ సేవ చేయడానికి వచ్చాను ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు సోమవారం ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పెద్దేముల్ మండలం బండపల్లి. తింసాన్ పల్లి. రుద్రారం.గోపాల్ పూర్. నాగులపల్లి.బాయిమీది తండా. తట్టేపల్లి ఊరేంటి తండా.లలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా తాండూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ప్రజలకు సేవ చేయడానికి వచ్చానినారు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపియాలని కోరారు ఇప్పుడున్న ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో పార్టీ మారిన ఆయన మరియు



కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందింది అని తాండూర్ నియోజకవర్గం మాత్రం అంధకారంలోకి పోయింది అని అన్నారు.వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి చెందిందా లేక నీ అనుచరులు మీరు అభివృద్ధి చెందారని అన్నారు ఇక నాలుగు వారాలలో ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కాంగ్రెస్ పార్టీలో చాలా మంది చేరుతున్నారు అన్నారు.ఏ పల్లె వెళ్లిన ఏ గడప తాటిన సమస్యలతో బాధపడుతున్న ప్రజలు కష్టాలు పడుతూ తమ గోడును తన దృష్టికి తీసుకొస్తున్నారని అన్నారు. గత పాలకులు ఒకే కుటుంబానికి చెందిన నాయకత్వం వహించారు. తమ కుటుంబాల అభివృద్ధి కోసం ప్రజలకు సంక్షేమం అందలేదని మీకు సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మనోహర్ రెడ్డి అభ్యర్థించారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛను, ఉద్యోగ



అవకాశాలు, ప్రాజెక్టులు వంటి సంక్షేమ పథకాలు ఉండే, బిఆర్ఎస్ బిజెపి పార్టీలు పదేళ్ల అధికారంలో ఉండి చేసిందేమి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు ఏటా ఎకరానికి 15 వేలు, కౌలు రైతులకు 12 వేలు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఇంటికి 5 లక్షలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము తదితర సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెడ్పిటిసి దారా సింగ్. మాజీ డిసిసిబి చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డి. టిపిసిసి మైనార్టీ కన్వీనర్ ఎండి రియాజ్. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సాయిని నారాయణరెడ్డి. మారేపల్లి కొమ్ము గోపాల్ రెడ్డి. పెద్దేముల్ నల్ల ఎల్లారెడ్డి. పి మహిపాల్ రెడ్డి. ప్రవీణ్ కుమార్. నర్సాపూర్ ఉప్పరి మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల్లో శిలాఫలకాలు తప్పా అభివృద్ధి లేదు

- నల్లాల్లో నీళ్లు తక్కువ - బిల్లులు ఎక్కువ
- బీజేపీ అధికారంలోకి రాగానే ఇంటి టాక్సులు తగ్గిస్తాం
- బడంగ్ పేట కార్పొరేషన్‌లో భారీ బైక్ ర్యాలీ
- మంత్రి సబితమ్మ పాలనకు చరమగీతం తప్పదు
- అందెల శ్రీరాములు యాదవ్



ఎల్బీనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): బడంగ్ పేట కార్పొరేషన్ జనాభాకు తగ్గట్లు అభివృద్ధి చేయలేదని గత పాలకులపై మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. ఈరోజు బడంగ్ పేట కార్పొరేషన్ 6 డివిజన్లలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో మాదిరిగా బడంగ్ పేట కార్పొరేషన్‌లో ఇంటి టాక్సులు, నల్లా బిల్లులు ఉన్నాయని గుర్తు చేశారు. రాజీవ్ గృహకల్ప ఇళ్ల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి సబితారెడ్డి చేయలేదన్నారు. లక్షకుపైగా ఓటర్లు. దాదాపు 2 లక్షల జనాభా రద్దీ ఉండే బడంగ్ పేట కార్పొరేషన్‌లో పెద్దాసుపత్రి లేకపోవటం దారుణమన్నారు అందెల. నిత్యం పదుల సంఖ్యలో శిలాఫలకాలు వేసే మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాలనీల్లో డ్రైనేజీలు, రోడ్లు ఎందుకు అస్తవ్యస్థంగా ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లాల్లో నీరు వచ్చేది తక్కువ - బిల్లులు మాత్రం అడ్డగోలుగా వస్తున్నాయని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్స్, కొత్త ఫించన్లు, రేషన్ కార్డులు మంజూరు ఎప్పుడు చేస్తారో డిమాండ్ చేశారు అందెల శ్రీరాములు యాదవ్. బడంగ్ పేట కార్పొరేషన్ కార్మాన్ గన్నారెడ్డి నగర్ నుంచి వసంత విహార్ వరకు బడంగ్ పేట కార్పొరేషన్ బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, సామ సంజీవరెడ్డి, యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, రమాదేవి శ్రీనివాస్, అనితాప్రభాకర్, దడిగె శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేనా, రామోజీ అమితా శ్రీశైలం చారి, బీజేపీ సహా అన్ని మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ ఆడిస్తే లీడర్ ఆడాలి అలాంటి వారికి ఓటు వేయండి..!

- వాగ్దానాలన్నింటికి నోటరీ ఇస్తా
- ఆలోచించే ఓటేయండి
- స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన రిజ్వాన్



వికారాబాద్, నవంబర్ 06, (మనం ప్రతినిధి): తాండూరు, ప్రజలకు ఇచ్చే హామీల, వాగ్దానాల కరపత్రాలపై సంతకాలు చేసే దమ్మున్న నాయకులకు అభ్యర్థులు ఎవరైనా ఉన్నారా అంటూ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన రిజ్వాన్ అనే వ్యక్తి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ అసెంబ్లీ స్థానానికి గాను స్వతంత్ర అభ్యర్థిగా రిజ్వాన్ అనే వ్యక్తి సోమవారం నామినేషన్ వేశారు ఈ సందర్భంగా నామినేషన్ అనంతరం రిజ్వాన్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరైనా ఎన్నో హామి ఇస్తారు కానీ నేను ఇచ్చే వాగ్దానాలకు నోటరీ చేయించి ఇస్తా అంటూ ఓ సామాన్యుడు ప్రకటించడం వికారాబాద్ జిల్లా తాండూరులో సంచలనంగా మారింది. తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముస్తఫా రిజ్వాన్ సామాజిక కార్యకర్తగా పనిచేస్తున్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తాండూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. ఎన్నికల్లో గెలిస్తే తాండూరును ఇంటర్నేషనల్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు.ఎన్నికల్లో పెద్ద పెద్ద పార్టీలు, అభ్యర్థులు ఎన్నో హామీ ఇస్తుంటారని గుర్తుచేస్తూ వాటికి ఎలాంటి నోటరీలు ఇవ్వరని అన్నారు. తాను మాత్రం తాండూరు ప్రజలకు ఇచ్చే వాగ్దానాలకు న్యాయవాది ద్వారా నోటరి చేసి ఇస్తున్నానని స్పష్టం చేశారు. తాండూరు ప్రజలకు ఏం కావాలో వాటిని నేరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. నిధుల్లో అందరికి సమన్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. తాండూరులో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు చేసే పరిస్థితి రాకుండా చూస్తానని అన్నారు. ఒక నౌకరుగా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. ఓటర్లను గెలిపించేందుకు తాను పోటీలో ఉంటున్నానని, మంచి చేస్తానని నమ్మితేనే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రిజ్వాన్ తన వాగ్దానాలకు నోటరీ చేసి ఇస్తానని చేసి ప్రకటన ప్రజలను ఆలోచింప జేసింది. ఈ నిర్ణయం తాండూరులో చర్చనీయాంశంగా మారింది.

# కపట కాంగ్రెస్‌ను తరిమి కొట్టండి

- ఆలోచించండి ఆగం కాకండి
- ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



యాలాల్, నవంబర్ 06, (మనం న్యూస్): ద్రోహులంతా ఏకమై రాక్షస రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి యాలాల మండలంలో పర్యటించారు. జుంటుపల్లి సీతారామ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం జుంటుపల్లి, పగిడిపల్లి, రేడ్లగడ్డ తాండలో ఎన్నికల ప్రచారం నివహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అరాచకాన్ని ఆహ్వానించినట్లేనని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగం కావద్దని, ఆలోచించి తను 2 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలన్నారు. తక్కువ సమయంలో 1680 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభిరుద్ధి చేస్తున్న ఘనత తనకే చెందుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశ్వర్ గుప్తా, జెడ్పీటీసీ సంధ్యా రాణి, మాజీ ఎంపిపి కరణం పురుషోత్తం రావు, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ డైరెక్టర్ అశన్న, ఏఎంసి డైరెక్టర్ ముస్తఫా, కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబా, సర్పంచ్ వెంకట్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రామారావు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ వీడి బిఆర్ఎస్‌లో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పీటీసీ ప్రమోదిని



పెద్దేముల్, నవంబర్ 06, (మనం న్యూస్): కాంగ్రెస్ వీడి బిఆర్ఎస్ లో చేరిన మాంబపూర్ గ్రామస్తులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వికారాబాద్ జెడ్పీటీసీ ప్రమోదిని సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో ఎంపిటిసి శ్రీనివాస్ మరియు సర్పంచ్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు మరియు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందిఅన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని అన్నారు. మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి తాండూర్ ఎమ్మెల్యేగా పైలెట్ రోహిత్ రెడ్డినిభారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.మాజీ సర్పంచ్ ప్రకాశం. సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి. ఇబ్రహీం. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త ఓ యజ్ఞం లాగా పని చేయాలి

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్బీనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): ప్రతి కార్యక ర్త యజ్ఞం లాగా పనిచేసి సబితమ్మ గెలుపుకు కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గము బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి ము రుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. సోమవారం ఆర్కేపురం డివి జన్ గ్రీన్ హిల్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని అరవింద్ శర్మ, డివిజన్ అధ్య క్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సంద ర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ ఏ కాలనీ లీడర్స్ లు ఆ కాలనీలో ప్రచారం చేసే విధంగా కార్యచరణ చేయడం జరిగిం దన్నారు. ప్రతి ఒక్కరూ కాలనీ లోని ఓటురును కలిసి కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలిపించాలని అని ప్రచారం నిర్వహించాలి అని అన్నారు. బూత్ కమిటీ లు ఏర్పాటు చేయలేదు అని త్వరలో ఏర్పాటు చేస్తాం అని అన్నా రు. ప్రచారాన్ని ఆషామాషీగా చేయొద్దని అన్నారు. కార్యకర్తలు తీసుకువచ్చిన కో ఆర్డినేషన్ కమిటీ ప్రతిపాదన ను మంత్రి, కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్తాం అని అన్నారు. డివిజన్‌లో బి జెపి కార్పొరేటర్ ఆరాచాకాలు ఎక్కువ అయ్యాయి అని అన్నా రు. ఈ కార్యక్రమంలో షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్ రెడ్డి, రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, యాదవ రెడ్డి, శ్యామ్ గుప్త, వెంకటేష్ గౌడ్, జాహీద్, జగన్, శ్రీరాములు, బాలు శ్రీ, శ్రీమన్నారాయణ, నియోజక వర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, మారం సుజాత రెడ్డి, పు ష్పలత రెడ్డి, జాహారా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ఎల్బీనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ అన్నారు. కేంద్ర టెలికం బోర్డు మాజీ మెంబర్ మరియు గత 30 సంవత్సరాలుగా టిడిపిలో పనిచేసిన నోముల రవీందర్ గౌడ్ తన అనుచరులు రమేష్ కరేపాక్ జక్క సందీప్ నవీన్ ఎండి సలీం రమేష్ జాజాల బేబీ అరుణ రెడ్డి దర్శనం పొన్న స్వామి కలిసి సోమవారం చంపపేట్ డివిజన్ పరిధిలోని దుర్గాభవాన్ని నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మధుయాష్కి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. ప్రతి కాలనీలో ప్రచారానికి వెళ్లిన సమయంలో ఓటర్లు బ్రహ్మారథం పడుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డబ్బుల మాయతో నాయకులను కార్యకర్తలను కొనుగోలు చేసిన ఓటర్లు మాత్రం కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్నారని తెలిపారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిఆర్ఎస్ పార్టీని నవం బర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు మట్టి కల్పించడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో మొగలిపువ్వ నారాయణ మాతంగి యాదగిరి తోకటి కిరణ్ కారుకొండ శివ వీరేష్ గౌడ్ రణధీర్ రెడ్డి సుజాత సిల్వేరు మాధవి సిల్వేరు యాదమ్మ అనిత భాగ్యలక్ష్మి సరిత అలివేలు తదితరులు పాల్గొన్నారు.

